# కలలోని కథ

రచన- అర్జా సౌభాగ్య లక్ష్మి

రాజశేఖర్ నిద్రకళ్ళు నలుపుకొంటూ కిటికీ దగ్గరకు వచ్చి సూర్యోదయాన్ని చూడబోయాడు. సూర్యుని కంటే ముందుగా ఎదురింటి రూములో అద్దెకు ఉంటున్న కాలేజి విద్యార్థిని ప్రత్యక్షమై చిరునవ్వులతో గుడ్ మార్నింగ్ చెప్పింది. ఆ అమ్మాయిని చూడగానే రాజశేఖరంకి ఒళ్ళు మండింది.

"ఛ, ఈ అమ్మాయికి పనీపాడూ లేదు. ప్రొద్దునే ప్రత్యక్షం, వెధవ చిరునవ్వులతో బొత్తిగా బుర్రపోతున్నది. యీ అమ్మాయికి," దభాలున కిటికీ రెక్కలు వేసివచ్చి కుర్చీలో కూర్చున్నాడు. అంతలో నాన్న పిలుపు వంటింట్లో నుండి పెద్దగా వినిపించింది. "ఒరేయ్ శేఖరం... ఇంకా నిద్ర లేవలేదట్రా, ఛ ఛ, ఏం రోజులో... సలక్షణంగా ప్రొద్దునే లేచి యింట్లో పని పాటలు చూసికొని నాన్నకు సహాయంచేద్దామని లేదు, వెధవనిద్ర వీడూ వా కాలంలో మగపిల్లలు యిట్లాఉండేవాళ్ళా? కాలం ... కాలంమార్పు..." పంచాగం విప్పి గడగడ చదవబోయాడు నాన్న గబగబా వంటింట్లోకి పరుగుదీశాడు శేఖరం.

గోడగడియారం 'తొమ్మిది' అని టంగున మ్రోగుతూ గుర్తుచేసింది శేఖరంకి. అద్దంముందు నిలబడి యించుమించుగా గంటనుండి చేసికొనిన ముస్తాబును ఆఖరిసారి అనుకొని సైజ్‌ఫోజులో చూసికొన్నాడు. టకప్ చేసిన టెర్లిన్‌షర్ట్, వులెన్‌ప్యాంట్, చేతికి వాచీ, కాళ్ళకు పాలిష్‌చేసి నిగనిగ మెరుస్తున్న బూట్సు సంతృప్తిగా నిట్టూర్చాడు నొక్కులు నొక్కులులేని జుట్టును అంత హైరోడ్డువలె దువ్వితే బాగుండదు. టేబుల్ మీద నున్న ఫిలింఫేర్ పేజీలు తిరగవేసి దేవానంద్ ఉన్న పేజీదగ్గర పెట్టుకొని క్రాఫ్‌ను ఐదు నిమిషాలు కష్టపడి దేవానంద్ క్రాఫ్‌గా మార్చి దువ్వుకొన్నాడు.

"ఒరేయ్ శేఖరం, రెడీగా ఉన్నావా కాలేజీకి" అంటూ సుబ్బారావు పుస్తకాల దొంతర్లను అతికష్టంమీద మోయలేక మోస్తూ వొగర్చుకొంటూ వచ్చాడు.

వంచిన తలపై త్తకుండగనే వాలుచూపులతో అందరిని గమనించుకొంటూ గబగబ అడుగువేసికొంటూ వెళ్ళుతున్నారు, ఎంతో బుద్ధిగాయిద్దరూ

"హెవీవెయిట్, రైట్ హాండ్ వాచీ" నాజూగ్గా, అతిపెద్దగా పిలుపు వినిపించింది. తనపుస్తకాల దొంతర్లను సుబ్బారావు, తనకుడిచేతి వాచీని శేఖరం తలవనితలంపుగా చూసికొని ఉక్రోషంతో కూడినకోపంతో వెనుకకు తిరిగి చూశారిద్దరు.

అప్పటివరకు తమనే వెంబడిస్తున్న నలుగైదుగురు విద్యార్థినులు అక్కడనే ఉన్న కిళ్లీకొట్టుదగ్గర ఆగారు. వాళ్ళ మధ్య నైలక్సు చీర కట్టుకొని, పైట బిగించి దోపుకొని, నొక్కునొక్కుల పొడవాటి రెండు జడలలో ఒక జడ విలాసంగా ముందుకు వేసికొని, దిద్దుకొనిన కళ్ళకాటుక రేఖలు ముంగురులతో కలియగా, పెట్టుకొనిన తళుకు బొట్టుఎండకు తళతళ మెరియుచుండగా, ఒకచేతితో ప్రక్కనున్న పొట్టి విద్యార్థినిపై తన బరువునువేసి నిలబడి లిప్‌స్టిక్ పూసికొనిన పెదవులతో వెధవ చిరునవ్వు నవ్వుతూ హీరోయిన్‌లాగా నిలబడింది మిస్ మీనాక్షి. మిగిలిన వాళ్ళందరు తమ ముప్పదిరెండు పళ్లు ఫ్రీ ఎగ్జిబిషన్‌గా పెట్టుతూ ఒకసారిగా ముచ్చటతో విలాసంగా నవ్వారు.

ఆ రౌడి అమ్మాయిలకు ఏమని బుద్ధి చెప్పాలో తెలియక, అయినా వీళ్ళతో మనకేమిటిలే అని సరిపెట్టుకుని విసురుగా తల త్రిప్పుకొని గబగబ కాలేజికి వెళ్ళి పోయారు.

ఫస్ట్‌బెల్ యింకాకొట్టలేదు. విద్యార్థుల వెయిటింగ్ రూముకు వెళ్ళి ఒక చైర్‌లో కూర్చున్నాడు శేఖరం, హాండ్ కర్చీఫ్‌తో ముఖంకి చిరుగా పట్టిన స్వేద బిందువులను తుడుచుకుంటూ.

వెయిటింగ్‌రూంములో సగం విరిగిపోయి ఖాళీగా ఒకమూల పడియున్న చైర్ మీదనిలబడి ఆంజనేయులు గొంతు చించుకొంటూ ఏకదంపుగా లెక్చర్ దంచేస్తున్నాడు. అరడజనువరకు విద్యార్థులు చెవులకు పట్టిన బూజు దులుపుకొంటూ ఎంతో శ్రద్ధగా వింటున్నారు. పేపరు చదివి ఏమైనా రాజకీయాలు మాట్లాడుతున్నాడేమో అనుకొని సుబ్బారావు వాళ్ళదగ్గరకు వెళ్లి శ్రద్ధగా విన్నాడు తీరా చూస్తే ఇనుపమేకుల్లా బిగుచుకుని నిలబడియుండే వాడిజుట్టు హాటాత్తు ఎందుకు కొద్దిగా వంకీలు తిరుగుతున్నది వివరించి చెప్పుతున్నాడు. ఎంతో హైరానా పడుతూ.

విద్యార్థులు కొందరు గుంపుగా నిలబడి ఏమిటో విచిత్రంగా చూస్తూ ఆడ

పిల్లలు పరికిణీలుగా కట్టించుకొనే పెద్దపెద్ద ఫ్లవర్స్ డిజైనుగల క్లాతును కదిశ (క్రేడు) జేబులూ, ముప్పయి నలభై గుండీలతో పర్టుగా న్యూఫ్యాషన్ గా వేసికుని వచ్చాడు పిచ్చేశ్వర్రావు

క్లాసులో మేడమ్, బోర్డుమీద ఏదో చెట్టుబొమ్మగీసి ఫుల్ స్టాప్ కామాలు లేకుండా కళ్లుమూసికొన్నట్లుగా ఒక అర్ధగంట లెక్చరిచ్చి తన లెక్చరికి తానే మురిసిపోతూ, "అర్థమైందా" అని అడిగింది క్లాసుని. బేక్ సీటులోకూర్చుండి ఘోరంగా నిద్రపోతున్న సీత అప్పుడే మేల్కొని నిద్రమత్తులో చటుక్కున అన్నది, "ఇంకాచాప్టరు బిగిన్ చేయలేదు గదండీ మేడమ్" అది పెద్దజోక్ అనికొనిన విద్యార్థులు అందరు ఘొల్లుమన్నారు. మేడం రుసరుస లాడుతూ వాళ్ల వంక చూసి రెండుచివాటుపెట్టి విద్యార్థుల వైపుచూసింది, మీకు అర్థమైందా'' అని, ఒక క్వొశ్చన్ వేసింది, వివేకానందరావు అన్నరు చెప్పాడు. వివేకానందరావు వివేకానికి విస్మయంచెంది విద్యార్థులకు మెచ్చుకొంటూ, విద్యార్థినులను తిట్టుతూ బెల్ కొట్టగానే క్లాసుతో తనకేమీ సంబంధం లేనట్లుగా పెద్ద వేదాంతినివలె చకచకవెళ్లి పోయింది మేడమ్.

మధ్యాహ్నం ఒక హావరులీజరు అని అప్పుడే తెలిసికొని వెయిటింగురూముకు వచ్చాడు శేఖరం లెటర్సు బాక్సులో తన అడ్రసుగల లెటరును తెచ్చియిచ్చాడు అవసరాల ఆనందయ్య.

లెటరు పూర్తిగా చదివిన శేఖరం ముఖం కందగత్త అయింది. అవసరాలు కుతూహలంతో విచిత్రంగా "ఏమిటి" అన్నట్లుగా చూశాడు.

"ప్రేమకుమారి— హద్దు మీరిపోతున్నది." కోపంతో విసురుగాఅన్నాడు శేఖరం.

"ఏం వ్రాసింది," మళ్ళీ ధాన్సు ఎక్కడ పోతుందో, ఏమోనని ఆపడ వడిలో లెటరుతీసికొని గబగబ చదివి, "ఇంకా వూరకుంటా వేమిటోరా నీ మెతకతనమే యింతవరకు తెచ్చింది ఇప్పటికైనా ప్రిన్సిపాల్ కి రిపోర్టు యిచ్చి ప్రేమకుమారి ప్రేమ ఏమిటో వెంటనే తేల్చుకో" ఉచితంగా సలహానిచ్చాడు అవసరాలు.

శేఖరంకి ప్రిన్సిపాల్ రూమువరకు తోడువచ్చి అవసరాలు వెళ్ళిపోయాడు శేఖరం లెటరు ప్రిన్సిపాల్ కు చూపి, చాడు "నేను ప్రిన్సిపాల్ గాఉండగాం కాలేజిలో యిలాంటివి జరగటానికి వీలులేదని" వ్యూహ్యాన్ను ప్రేమకుమారి కోసం హుటాహుటీన పంపించింది ప్రిన్సిపాల్.

ప్రేమకుమారి వచ్చి దీనంగా తల వంచుకొని నిలబడింది ప్రేమకుమారిగా వ్రాసినలెటరుమ చూపిస్తూ కోపంతో అడిగింది ప్రిన్సిపాల్, "ఏమిటిది?" మేఘగర్జనవలె ఉంది.

"నా హృదయం," నిదానంగా చెప్పింది ప్రేమకుమారి.

'నీ హృదయం నీ దగ్గర ఉంచుకొనక కాగితం మీద పారేసుకోన్నా వేమిటి?"

"మీరునన్ను అర్థంచేసకొనగంలేదు నాపవిత్రమైన ప్రేమ శేఖరం కోసం నేను ప్రాణాలైనా 'కేర్' చేయను "

[తరువాయి 15వ పుటలో]

# ప్రకటన

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

**E. P. No. 229/69**

**Scs No. 205/67**

దాసం పిచ్చయ్య నాయుడు — వాది

&

డబ్బుగుంట మస్తానయ్య — ప్రతివాది

యావన్మందికి తెలుపడ మేమనగా యీ నెంబరు ను ప్రతివాది తాలూకు యిందుక్రిందిన మోదుపరిచిన స్థిరాస్తులను యీ కిడిక్రిబాకి కోర్టు వారి యెదుట తే 14—4—70 దీన పురయం 11 గంటలు నుంచి యాలం వేయబడును అని తెలుపడమైనది

యాలం వేయు స్థిరాస్తులు వివరము నెల్లూరు తాలూకా కందలపాడు గ్రామములో ప్రతివాదికి హక్కుకలిగి, ప్రతివాది స్వాధీనానుభవంలో యుండు తీరుమాగాణి.

(1) నెం. 24 రు పట్టాదాఖలా సర్వే నెం 28/3 రు యం 72 సెంట్లు లేక 0 288 హెయిందుకు హద్దులు తూర్పు. నోశిన చిన్నయ్య భూమి. దక్షిణం. కప్పిర నారయ్య భూమి. పడమర. సుందరరామయ్య భూమి వుత్తరం. పంటకాలువ. D. H. Value రూ. 700/- లు

Amines Value రూ. 2000/-లు

(2) do గ్రామంలో పట్టా నెం. 74 రు సర్వేనెం 22/9 రు యం- 25 సెంట్లు లేక 0 100 H యిందుకు హద్దులు తూర్పు ఆలూరుపెద్దబ్బయ్య, ఆలూరు సోమయ్య, తోపుగుంట పెంచలయ్య గార్ల భూములు. దక్షిణం పుట్టా వెంగటయ్య భూమి పడమర వుగుటూరు చిన్నయ్య భూమి; వుత్తరం పారుదల కాలువ- D.H.Value రూ. 300/-

అమినా Value రూ. 700/-

యీ భూములకు పారుదలఅయ్యే నీటి పారుదల కాలువలు హక్కులు తోటిన్ని యీ భూములకు సంబంధించిన యావత్తు హక్కులు తోటిన్ని యం. 25 సెంట్లు భూమిలో యుండు భావితో సహా పై ఆస్తులును యాలం వేయబడును.

K. Kothandaramayya

నెల్లూరు. వాది అడ్వొకేటు

[6వ పేజీ తరువాయి]

"ఒకవేళ శేఖరం నీ ప్రేమను కాదంటే?"

"కృష్ణలో పడుతాను," కళ్ళుమూసుకొని బాధతో బరువుగా చెప్పింది ప్రేమకుమారి.

"బెజవాడకు రెండున్నర రూపాయలు చార్జీలు యివిగో, కృష్ణలో పడు" గర్జించింది ప్రిన్సిపాల్,

ప్రేమకుమారి ఉలిక్కిపడి కళ్ళు తెరచి అయోమయంగా చూసింది.

ప్రిన్సిపాల్ ఓగిన్ చేసింది లెక్చర్ "నీవు కాలేజి విద్యార్థినివేనా? నీకు అన్నదమ్ములు లేరూ? వాళ్ళను ఎవ్వరైనా ఏమైనాఅంటే నీవు సహింపగలవా? తలపైకెత్తకనే కాలేజికిఎంతో బుద్ధిగా వచ్చేశేఖరం మీదానీ కోతిచేష్టలు? అసలు మీరు ఎందుకు చదువుతున్నారు? చదువుకోసమా, లేక యిలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యటానికా?..."

శేఖరంమట్టుకువెయిటింగురూముకు వచ్చేశాడు. అప్పటికే హోంబెల్ కొట్టారు విద్యార్థులకు అప్పుడే ఎట్లా తెలిసిపోయిందో గాని రకరకాలుగా వర్ణించుకొంటూ గుంపులుగుంపులుగా నిలబడి చెప్పుకొంటున్నారు. శేఖరంను చూడగనే అందరువచ్చి చుట్టూనూగారు, "ఏమిజరిగిం"దని తనకుఎప్పుడూ ఒకలౌ లెటరు కూడా రాని వామనేశ్వరావు సాగదీసుకొంటూ అన్నాడు, ఒక లౌ లెటరు రాగానే యింత పాడా విడి చేయాలా? గొప్పగా నాకు ఎన్ని వచ్చినవి అని... ఎందుకులే గొడవ అని ఊరుకొన్నాను గాని—" వాళ్ళందరిని వివరించుకొని యింటికి వచ్చేటప్పటికి శేఖరంకి ప్రాణం పోయినంత పని అయింది

కాలేజినుండి యింటికివచ్చి బుక్స టేబుల్ మీదపడేసి కుర్చీలో కూర్చున్నాడు శేఖరం

సుడిగాలివలె వచ్చింది, శేఖరం అక్క సుమిత్ర, "వురేయ్ శేఖరం, నా ఫ్రెండ్స్ వచ్చారు, నిన్ను పరిచయం చేస్తాను. స్ట్రాంగ్ కాఫీ కప్పులు ఆరు తీసుకొని ఒక ఐదు నిమిషాలలో రా. ప్లీజ్... ఏదైనా ఒక స్వీట్ కూడ..."

ఈ విడగారి ఫ్రెండ్సుకు సేవలు చేయలేక చస్తున్నా అని నిదానంగా గొణుక్కొంటూ వంటింట్లోకి దారి తీశాడు శేఖరం.

"ఇతను మా బ్రదర్, మిష్టర్ రాజశేఖర్, ఫైనల్ బియస్సి" పరిచయం చేసింది సుమిత్ర.

శేఖరం అందరికీ కాఫీలు అందిస్తుండగ ఆ అమ్మాయిపేరు ఏమిటో సరిగా గుర్తులేదు ... ఆఁ... విలాసినిదేవి కాఫీకప్పు అందుకోవాలని ధ్యాసయైనా లేకుండ శేఖరం కళ్ళల్లోనికి సూటిగా చూస్తున్నది. శేఖరంకి విపరీతమైన అసహ్యంవేసి కాఫీకప్పు ఆ అమ్మాయి ముఖానికేసి కొట్టబోయి, హఠాత్తుగా ఆ పని విరమించుకొని చేతులలో పడేసి "పనుంది" అని చెప్పి అక్కడి నుండి గలగల వచ్చేశాడు.

హఠాత్తుగ గుర్తుకు వచ్చింది. శేఖరంకి నిన్ననే వేసికొన్నారు, సినిమా ప్రోగ్రామ్ ఫ్రెండ్స్ అందరుకలసి వంటింట్లో ఉన్న నాన్నదగ్గరకువెళ్ళి మెల్లగా చెప్పాడు సినిమా ప్రోగ్రామ్ గురించి

(తరువాయి 21వ పుటలో)

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింటుచేసి ఇవ్వబడును.
PHONE : 43173
ఉదయా ప్రింటర్సు
సుల్తాన్ బజార్, హైద్రాబాద్

# ప్రకటన

**In the Court of the District Munsiff Ongole.**

S.C. 387/68; E.P. 183/69

Pothineni Seshaiah Chowdary - DHR

VS

Panda Venkataraja Gopala krishna Chowdary J.D.R.

D.H.R. తరఫున దాఖలుచేయు స్థిరాస్తి జప్తిపట్టి నర్సారావుపేట డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్, సంత నూతలపాడు సబురిజిస్ట్రారు యిలాకా, పూర్వము వెంకటగిరి యస్టేటులోనిదయి యుండి, రద్దు కాబడిన తర్వాత గవర్నమెంటు స్వాధీనము పొందబడి ఒంగోలు తాలూకాలో చేరినదొడ్డవరం తాలూకు పాతసర్వే దాఖలా నెం. 88 పట్టా డి. నెం. 314/1 గరువుచేను య 3-48 ట్లులో తూర్పువైపు య 2-46 ట్లు సర్వే అండ్ సెటిల్‌మెంటు దరిమిలా దీనికి సరియగు క్రొత్తపట్టా నెం. 510 రు దాఖలా క్రొత్త డి. నెం. 3 4/2 య 3-46 ట్లు- 1 హే-38 యే 1/2 చ మీ, శిస్తు రు 10-50 P.s

D.H.Rs. Valuation Rs. 1000/.

Amens' Valuation Rs. 1500/.

Upset price fixed Rs. 3000/-

Pro and Sell on 4-5-70

Further Hearing 11-5-70

Dasari Venkateswarlu
Advocate For D.H.R

[15వ పుట తరువాయి]

ప్రక్కనే మూడు కాళ్ళ పీట మీద కూర్చుంటి కందిపచ్చడి బరబరా రుబ్బే స్తున్న తాత చారన్యంగా ముక్కుమీద వ్రేలు వేసికొన్నాడు. "హారా! మగ వాడివి ఇంట్లో ఎవ్వరూ తోడు లేకుండ గనే ఫ్రెండ్స్‌తో సినిమాకు వెళ్ళు తావా? హద్దూపద్దూ లేకపోతే సరి... మాకాలంలో మగపిల్లలు గడపదాటి బయటికి కాళ్ళు పెట్టేవాళ్ళా..."

నాన్న అడిగాడు, "ఏ సినిమాకు వెళ్ళుతారు?"

'పతీపరమేశ్వరం, చాల పతివ్రతల సినిమా"

ఇంతలో అమ్మవచ్చి సంగతి సందర్భాలు కుణ్ణంగా తెలిసికొని, "సిని మాకు కూడ అట్లా అంటారేమిటి వెళ్ళేది మంచిపతివ్రతల పిక్చర్ వెళ్ళు శేఖరం" అని హేండ్ బేగ్ తీసి అందులో నుండి ఐదు రూపాయల నోట్ శేఖరం చేతిలో పెట్టింది,

ఫుట్ ఫాత్ మీద నిలబడి వచ్చేపోయే మగపిల్లలను చూస్తూ ముచ్చట్లు చెప్పు కొంటున్న విద్యార్థినీల గుంపులోనుండి సులోచన చూడనేచూసింది చూసింది చూసినట్లు ఊరుకోనక అందరికి చూపించింది శేఖరం వాళ్ళను

మిస్ మీనాక్షి ఆర్డర్ ప్రకారం అందరి హేండ్ బేగ్స్ లోని మని ప్రోగు చేశార, కొద్దిగా తక్కువ ఉంటే ప్రక్కనే ఉన్న హోటల్ మేనేజరగు "ధనలక్ష్మి", దగ్గర అప్పు తీసికొని గబగబ 'మగ బ్రతుకు' ఆడుతున్న థియేటరు లోనికి వెళ్ళి బుకింగ్ దగ్గర కూర్చుండిన అమ్మాయిని అడిగాడు ఇంతకుముందు ఐదుగురు అబ్బాయిలు రంగురంగుల ___లు కట్టుకొని వచ్చారు వాళ్లు ఏ టికెట్లు తీసికొన్నారు?" బుకింగ్ అమ్మాయి చెప్పిన క్లాసు టికెట్లు తీసికొని హుటాహుటిగా హాల్లోకి పరుగులు తీశారు విద్యార్థినీలందరు.

తలవనితలంపుగా తల వెనకకు త్రిప్పి చూసిన శేఖరం ఒకసారిగా ఉలిక్కిపడ్డాడు అందమైన చిరునవ్వులతో మిస్ మీనాక్షి అభయహస్తం యిచ్చింది, "మేము వచ్చేశాం ఇక మీకు ఏ భయం లేదని" సినిమా చూస్తున్న శేఖరం వాళ్ళను వెనుకసీటులో కూర్చుండిన జ్ఞానసుందరి అతి శ్రద్ధగ గమనిస్తూ వాళ్ళ చిరునవ్వులతో సహా తన పవిత్రమైన, అమూల్యమైన నోట్ బుక్ లో ఎప్పటి కప్పుడు నోట్ చేసికొంది,

సినిమా వదలి పెట్టిన తరువాత హాలులోనుండి బయటికి వస్తున్న శేఖరంని అక్క సుమిత్రవచ్చి రసీవ్ చేసికొని కోపంతో అంది, "పతీ— పరమేశ్వరంనకు వెళ్లుతావని చెప్పి ఈ పిక్చర్ కు వచ్చావేమిటి? ఆ హాలుకు వెళ్ళి తిరిగి వచ్చాను తాత కంగారుతో నీకోసం పంపాడు"

ఇంటికి వచ్చిన శేఖరం భోజనంచేసి నిద్ర రాకపోతే బుక్స్ ముందు వేసికొని కూర్చున్నాడు ఎదురింటి రూములోని విద్యార్థిని తక్షణమే గమనించి తాను చదువును ఉపక్రమించింది, శేఖరంను రెండు కళ్లతో చూస్తూ

ఆ విద్యార్థినిని చూసిన శేఖరంకి చిరాకు వేసింది, "ఆ చిరాకు కోపంగా మారింది "ఏమిటీ విద్యార్థినిల మనస్తత్వం అర్థంకాదు. ఎందుకు వాళ్లు విద్యార్థుల చుట్టూ వాళ్ళ విలువైన కాలంను వృథాచేసికొంటూ తిరుగుతారు? మగవాళ్ళంటే వాళ్ళకు యింత తేలిక భావం ఎందుకు? మగవాళ్ల చుట్టూ సరులుధులు గీసి ఆ పరుధులను దాటకుండ వెయ్యికళ్ళతో చూస్తూ, వాళ్ళ హక్కులను, సంఘ నియమాలు, మత ములు, ఆచారములు మొదలగు పేర్లతో బలవంతాన లాక్కొని బానిసలుగా చేసికొని యీ స్త్రీలు ఆనందిస్తున్నారు. ఇది సహింపరాని విషయం ఇంత ఘోర అన్యాయం కళ్ళఎదురుగుండా జరుగుతున్నా కసాయివాడి వెంట గొర్రెలు పోతున్నట్లు యీ మగవాళ్ళందరూ అదే తమ అదృష్టవసి భావిస్తారే గాని ...తమకు జరుగుతున్న అన్యాయంను గుర్తించి, వాళ్ళను ఎదిరించి పురుషులు స్త్రీలతోపాటు సమానహక్కులు పొందరు ఎందుకని? బానిసత్వం పురుషుల నరనరములలో జీర్ణించుకొని పోయిందా? ఏ ముసలివాడికైనా, ఏ తాతకైనా కదిపితేచాలు. పతివ్రతలు మున్నగు బానిసత్వపు విలువల గురించి చెప్పుతూ పురుషుడు స్త్రీని అనుసరించటం ధర్మంఅని లెక్చరు దంచుతాగు. ఈ మగవాళ్ళతో మార్పు ఎప్పుడు వస్తుంది? ఆ కాలం ఎప్పుడు వస్తుంది? ఈ అన్యాయం ఎప్పుడు గుర్తిస్తారు? స్త్రీల నిరంకుశ ప్రవర్తనను అరికట్టగలిగే కాలం త్వరలో రాగలదా? మగవాళ్ళలో అన్యాయం ఎప్పుడు గుర్తిస్తారు? స్త్రీల నిరంకుశ ప్రవర్తనను అరికట్టగలిగే కాలం త్వరలో రాగలదా? మగవాళ్ళు స్త్రీలతో సమానులే మగవాళ్ళకు స్త్రీలతో సమాన హక్కులు ఉండాలి. మగవాడు బానిస కాదు...

"ఏమిటన్నయ్యా, తెల్లారిపోతున్నా నీ కలవరింతలు ఏమిటి? మగవాళ్ళు ఏమిటి? సమాన హక్కులు ఏమిటి? బానిసలు ఎవరు?" అప్పుడే గదిలోనికి వచ్చిన శేఖరంచెల్లి లక్ష్మి నిద్రపోతున్న శేఖరంను తట్టిలేపింది ఉలిక్కిపడి లేచిన శేఖరంను కళ్ళు నులుపుకొంటూ ఆశ్చర్యంతో చుట్టూచూస్తూ "ఏదో కల వచ్చింది నిజమే అనుకొన్నాను. చేదుగా ఉన్న తీయ్యటికల— చెల్లివైపు చూస్తూ చిన్నగా గొణిగాడు ***